


ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం, 15 డిసెంబర్ 2023 6 పేజీలు

## దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి
### జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్14,సూర్య మేజర్ న్యూస్:**
దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని, దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలకు జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ నేటి





ప్రపంచంలో దివ్యాంగులు అనేక రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను, పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. పరుగు పందెం, షాట్పుట్, చెస్, క్యారమ్, జావెలిన్ త్రో, మ్యూజికల్ చైర్ పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాలు ఉంటాయని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15వ తేదీన జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్హాల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలిసి చదరంగం, క్యారమ్ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్రెడ్డి, జిల్లా వయోజన విద్య అధికారి పురుషోత్తం, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, దివ్యాంగుల సంఘాల నాయకులు మహేందర్,



తిరుపతి, సతీష్, భాగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి
### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**
దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆదర్శ బాలికల క్రీడల పాఠశాల మైదానంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సావిత్రి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవితో కలిసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడలను దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వరకు దివ్యాంగులకు పరుగు పందెం, షార్ట్ పుట్, క్యారమ్, చెస్, జావెలెన్ త్రో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివిధ స్థాయిలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మీనారెడ్డి, ఏ పి డి ఓ క్షేత్రయ్య, సంక్షేమ అధికారులు, పి డి లు, పి ఈ టి లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### ముధోల్ మాజీ ఎమ్మెల్యే సమక్షంలో
## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ముధోల్ ,14 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**
ముధోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ సమక్షంలో రాంటెక్ గ్రామం బిఆర్ఎస్ ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, మచ్కల్ గ్రామ ఉపసర్పంచ్ కరీం మరియు 100 మంది కార్యకర్తలతో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వ్యవహార శైలి నచ్చకనే తాము పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. అంతేగాకుండా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.



# ఇక ఒకేచోటా బడుల సమగ్ర సమాచారం

**-యూ డైస్‌లో పేరుంటేనే ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజనం**
**-పకడ్బందీగా అమలు చేయాలన్న విద్యా శాఖ**
**-ఈ ఏడాది నుంచి అమలుకు కసరత్తు**



**ఆదిలాబాద్,డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సమగ్ర సమాచారం ఇక నుంచి ఒకేచోట ఉండనుంది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి యూ డైస్ ప్లస్ (యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్) పకడ్బందీగా అమలు చేయాలని విద్యా శాఖ నిర్ణయించింది. విద్యార్థులకు ఉదయం అల్పాహారం,రాగిజావ కూడా అందిస్తుండడంతో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. యూ డైస్‌లో పేరుంటేనే అల్పాహారం, మధ్యాహ్న భోజనం,ఏకరూప దుస్తులు,పుస్తకాలు అందిస్తారు. ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా ప్రతి పేరు నమోదు చేయించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈనెల 15లోపు అన్ని వివరాలు పంపించాలని ఆదేశాలు ఉన్నాయి. అన్ని పాఠశాలల వివరాలు ఒకే చోట లభించే అవకాశం ఉండడంతో నిధులు కూడా విడుదలై అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకులాలు, కస్తూర్బాలు, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు యూ డైస్‌లో నమోదు చేశారు. దీనికి మరిన్ని వివరాలు జోడించి కొన్ని మార్పులు చేయనున్నారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, మౌలిక సమాచారం వివరాలు నమోదు చేస్తారు. ఇవి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి వేర్వేరుగా నమోదు చేసేవారు. ఈయేడాది నుంచి అన్ని యాజమాన్యాల వివరాలు ఒకే దగ్గర నమోదు చేస్తారు. ఈ విధానంతో అన్ని పాఠశాలల వివరాలు ఒకే దగ్గర కనిపిస్తాయి. పాఠశాలలు మూసివేసినా, ప్రారంభించినా వెనువెంటనే నమోదు చేయాల్సి ఉంటుంది. నిధులు విడుదల చేసేందుకు ఉపయుక్తంగా ఉంటుంది.

**తప్పులు సరిదిద్దేందుకు అవకాశం..**



యూడైస్‌లో పాఠశాల స్థితిగతులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులే ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎంఈఓలు పరిశీలిస్తారు. అక్కడి నుంచి రాష్ట్ర స్థాయికి వివరాలు పంపిన తర్వాత అనేక తప్పులు దొర్లుతున్నాయి. గతంలో తప్పులుంటే సరిచేసుకునేందుకు వీలుండేది కాదు. కొత్త విధానంతో సరిదిద్దుకునే అవకాశం ఉంది. దీంతో పాఠశాలలకు కావాల్సిన సదుపాయాలను మార్చుకునే వీలుంటుంది.

**జిల్లాలోని పాఠశాలల వివరాలు..**

ప్రభుత్వ, ప్రైవేట్ మొత్తం పాఠశాలల1,443,విద్యార్థుల సంఖ్య:1,32,045 ప్రభుత్వ పాఠశాలలు 1272,విద్యార్థుల సంఖ్య 90,018 ప్రైవేట్ పాఠశాలలు 171విద్యార్థుల సంఖ్య 42,027

**కొత్త విధానంలో నిధుల విడుదల**
**-ప్రణిత, డీఈఓ, ఆదిలాబాద్**

యూ డైస్ ప్లస్ కొత్త విధానంతో జిల్లాలోని అన్ని పాఠశాలల వివరాలు ఒకే దగ్గర ఉంటాయి. ఆయా పాఠశాలల స్థితిగతులను ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతో పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు సులభంగా విడుదలయ్యే అవకాశం ఉంటుంది.

## లోకేశ్వరంలో
### వసతి గృహాలను తనిఖీ చేసిన అధికారి

**లోకేశ్వరం,డిసెంబర్14,సూర్య మేజర్ న్యూస్** లోకేశ్వరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను గురువారం జిల్లా సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ లత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు ఎప్పటికప్పుడు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హాస్టల్ వార్డెన్లను సూచించారు. అంతేకాకుండా



హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు శ్రీహరి,సుజాత మరియు హాస్టల్ పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



**ముధోల్,డిసెంబర్14,సూర్య మేజర్ న్యూస్** ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గురువారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన పవర్ రామారావు పటేల్ ను ముద్గల్ గ్రామ సర్పంచ్ రామ్ చందర్ మరియు మాజీ సర్పంచ్ మాధవ్ రావు, శ్యామ్ రావుతో పాటు పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ప్రజల సమస్యలను ప్రజా దర్బార్ ద్వారా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు.

## పలువురు బాధిత కుటుంబాలకు పరామర్శ

**ఆదిలాబాద్ డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్,** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన పలువురు ఇటీవల వివిధ కారణాల వల్ల మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల జడ్పీటిసి గోక గణేష్ రెడ్డి గురువారం బాధిత కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యులను ప్రమార్శించారు. మృతి పట్ల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కొత్తూర్ గ్రామ సర్పంచ్ గంగారాం, పిఏసిఎస్ డైరెక్టర్ ప్రతాప్, నర్సయ్య, బాపురావు, నమ్ము, లస్మన్న, కాంత రావు,భాస్కర్, తదితరులున్నారు.



# 100% ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు మూల్యాంకనము చేస్తూ, 100% ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని గిరిజన సంక్షేమ ఉపసంచాలకు ఆర్ రమాదేవి సూచించారు. సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అమలు చేస్తున్న పదవ తరగతి వందరోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా నిర్వహించినా గ్రాండ్ టెస్ట్ పేపర్లను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మూల్యాంక శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రాండ్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల స్థాయి నిర్ధారించి వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో 1173 మంది విద్యార్థులు మార్చిలో జరగబోయే పరీక్షలలో హాజరుకానున్నారు. విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ప్రత్యేక సమయసారిని పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రోజువారీగా స్లిప్ టెస్ట్ నిర్వహణ చేసి మూల్యాంకనం చేయాలన్నారు. ఉత్తమ ఫలితాల కోసం సమిష్టిగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ. ఉద్ధవ్, ఏసీడీఓ. క్షేత్రయ్య, జీసీడీఓ. శకుంతల డిఎస్ఓ. మీనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి విలువిద్య (ఆర్చరీ) పోటీలకు ఎంపికైన పివిటిజి బాలికని సన్మానించిన.రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి

**ఆదిలాబాద్ డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

ఆదిలాబాద్ మండలంలోని చించుఘాట్ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న పివిటిజి (కొలం )బాలిక టెకం లక్ష్మి గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి విలువిద్య (ఆర్చరీ) పోటీలకు ఎంపిక కాగ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీ కుమ్ర ఈశ్వరి బాయి, గురువారం చించుఘాట్ లోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి. బాలికకు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర స్థాయిలో మహబూబాబాద్ జిల్లా తొర్రర్ లో జరిగిన అర్చరి పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో రాణించి ఇప్పుడు గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడ రంగంలో సైతం రాణించడం చాలా సంతోషకరమని ఆమె అన్నారు.లక్ష్యం పట్టుదల ,కృషి ఉన్నవారు జీవితంలో అనుకున్నది



సాధిస్తారని ఆమె అన్నారు.కాగ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ప్రోత్సహంతో తాను జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యానని టెకం లక్ష్మి తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవీందర్, సంజీవ్, గోవింద్ రావ్, అర్జున్ తదితరులు ఉన్నారు.

# మెడికల్ విద్యార్థుల పై దాడికి పాల్పడిన డాక్టర్ క్రాంతి టర్మినేట్

## -రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్

**ఆదిలాబాద్ డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్ :**

రిమ్స్ విద్యార్థులపై బయట వ్యక్తులతో కలిసి దాడి చేయించిన రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి కుమార్ ను టెర్మినేట్ చేస్తున్నట్లు డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. బుధవారం అర్ధరాత్రి రిమ్స్ మెడికల్ కాలేజ్ లోపల బాయ్స్ హాస్టల్ లోకి ప్రవేశించిన డాక్టర్ క్రాంతి కుమార్ తన వెంట ఉన్న అనుచరులతో కలిసి దాడికి పాల్పడిన ఘటనపై కమిటీ ని నియమించినట్లు గురువారం మెడికల్ కాలేజీలోని ఆయన ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో డైరెక్టర్ వెల్లడించారు.ఆదిలాబాద్ రిమ్స్ కళాశాల వైద్య విద్యార్థులపై బయటి వ్యక్తులు వచ్చి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ అన్నారు. విద్యార్థులపై పలువురు దుండగులతో కలిసి దాడికి పాల్పడిన డాక్టర్ క్రాంతిని టర్మినేట్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత అర్ధరాత్రి విద్యార్థులపై జరిగిన దాడి ఘటనపై పదిమంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాగా బయట వ్యక్తులు రిమ్స్ లోపలికి వచ్చి ఈ విధమైన దాడులకు పాల్పడిన విషయమై రిమ్స్ సెక్యూరిటీని పెంచుతామన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇది ఇలా ఉంటే మెడికల్ విద్యార్థులపై దాడికి పాల్పడిన డాక్టర్ క్రాంతి కుమార్ ఎ1గా పోలీసులు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. బయటవ్యక్తులు దాడి చేస్తున్న క్రమంలో తమను తాము రక్షించుకునే సమయంలో దాడికి దిగిన వ్యక్తిపై మెడికో విద్యార్థులు కూడా ప్రతి దాడులు,చేయడంతో ప్రస్తుతం శివకుమార్ అనే వ్యక్తి చేతివిరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈయనపై కూడా ఏ2 గా కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.వీరితోపాటు దాడిలో పాల్గొన్న బయట వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఎలుకలు తిరుగుతున్నాయని ప్రశిస్తే దాడి చేయిస్తారా

## -కలెక్టరేట్ ముందు రిమ్స్ మెడికల్ విద్యార్థుల నిరసన

**ఆదిలాబాద్ డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

ఎలుకలు తిరుగుతున్నాయని ప్రశిస్తే దాడి చేయిస్తారని,రిమ్స్ వైద్య విద్యార్థులు ఆరోపించారు.ఆదిలాబాద్ పట్టణంలోని,రిమ్స్ మెడికల్ కళాశాల ఆవరణలో బుధవారం అర్ధరాత్రి ఘర్షణకు కారకులైన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా కలెక్టరేట్ ముందు మెడికల్ విద్యార్థులు నిరసన చేపట్టారు.కళాశాల ఆవరణలో ఇంత పెద్ద ఘర్షణ చోటు చేసుకున్నా రిమ్స్ డైరెక్టర్ ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వకపోవడాన్ని తప్పుపట్టారు.రిమ్స్ ఆస్పత్రిలోని వార్డుల్లో ఎలుకలు తిరుగుతున్నాయని, సరైన వసతులు లేవని తాము రిమ్స్ డైరెక్టర్ ను ప్రశ్నించినందుకు తనపై తిరగబడతారా.అని దృష్టిలో ఉంచుకుని వారి రిలేటివ్ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతికి విషయం తెలిపారన్నారు.దీంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి బయటి



వ్యక్తులను తీసుకువచ్చి తమపై రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్ అమానుషంగా దాడి చేయించారని ఆరోపించారు. తమ పై దాడి చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతిని విధుల నుండి తొలగించాలని, రిమ్స్ డైరెక్టర్ను మార్చాలని మెడికోలు డిమాండ్ చేశారు. అంతకుముందు అర్ధరాత్రి జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక రిమ్స్ ఆసుపత్రి ఎదుట మెడికోలు, జూనియర్ డాక్టర్లు డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి విధానాలను ఖండిస్తూ వ్యతిరేక నినాదాలు చేశారు. విధులను బహిష్కరించి ఉదయం ఏడు గంటల నుంచి ఆందోళన చేసిన మెడికోలు జూనియర్ డాక్టర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసనలు చేపట్టి కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.వెంటనే డాక్టర్ క్రాంతిని తొలగించాలని డిమాండ్ చేసారు.

# పార్లమెంట్లో దాడి జరగడం శోచనీయం

**ఆదిలాబాద్ డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్,**

పార్లమెంట్లో దాడి జరగడం శోచనీయమన్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్,నరేష్ జాదవ్,అన్నారు గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ పై జరిగిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైనా పార్లమెంట్లో దాడి జరగడం శోచనీయమన్నారు. కేంద్ర



ప్రభుత్వ భద్రత వలయంలో ఉన్న పార్లమెంట్లో అగంతకులు వచ్చి దాడి చేయడం కేంద్ర ప్రభుత్వం యొక్క భద్రత నిర్లక్ష్య వైఫల్యం ద్వారా ఇలాంటి ఘటన జరిగిందని విమర్శలు చేసారు.ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న హోమ్ శాఖ మంత్రి, రక్షణ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీధర్,మాజీ డిసిసిబి చైర్మన్ దామోదర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బల్లూరి గోవర్ధన్ రెడ్డి, ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావ్ పాటిల్,ఆదిలాబాద్ టౌన్ ప్రెసిడెంట్ నగేష్,ఆదిలాబాద్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ఆనందరావు,ఇచ్చోడ మాజీ బ్లాక్ ప్రెసిడెంట్ బాలాజీ పటేల్, ఇచ్చోడ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగనాథ్, అప్పు, మహిళా నాయకురాలు శారద,మాజీ ఎస్సి సెల్ కన్వీనర్ సంజీవ్,రాజేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుంది

## -మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముధోల్, డిసెంబర్14,సూర్య మేజర్ న్యూస్,**

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలో ముధోల్ మండలం రాంటెక్ గ్రామ బిఆర్ఎస్ ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, మచ్కల్ గ్రామ ఉపసర్పంచ్ కరీంతో



పాటు100 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారంటీలను మొదటి రోజే అమలు చేసిందన్నారు. మిగతా వాటిని సైతం 100 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించడం జరిగిందని తెలిపారు. తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను చోరగొంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలు చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగారెడ్డి మాజీ సర్పంచ్లు, హన్మండ్లు, ముత్యంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిలభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం







**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్14,సూర్య మేజర్ న్యూస్**

మహిలభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్యాధికారులతో గురువారం ఐడిఓసిలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ప్రతీ గర్భిణీ స్త్రీలకు,తల్లులకు, పిల్లలకు అందేలా ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా అనీమియా, సామ్ మామ్ పిల్లల పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని బరువు తక్కువగా ఉన్న వారిని గుర్తించి పౌష్టికాహారం అందించాలని అన్నారు.పెమ్బి, రాంనగర్, సారంగాపూర్, కడెం మండలాల్లో సూపర్వైజర్లు ప్రతీ అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించాలని ఆదేశించారు.ప్రతీ మండల సూపర్వైజర్ లను ప్రతీ రోజు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. రిపోర్ట్స్ సరిగా లేవని,అంగన్వాడి, సెక్టార్ వారిగా రిపోర్ట్ సమర్పించాలని,ఏఎన్సీ రిజిష్టర్ మెయింటెన్ చేయాలని,1వ,2వ ,3వ చెకప్ అనంతరం హై రిస్క్ ఉన్న వారి పై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసినపుడు సరిగా రిజిస్టర్ లు మెయింటెన్ చేయడం లేదని, ఫీల్డ్ కి వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు.రేపటి నుండి కంట్రోల్ రూమ్ నుండి మానటరింగ్ చేయడం జరుగుతుందని అన్నారు.బయో మెట్రిక్ తప్పనిసరి అని అన్నారు. ఇంటిగ్రేటెడ్ ఛైల్డ్ ప్రొటెక్షన్, ఐసిపిఎస్,సిడబ్ల్యు, సఖి కేంద్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాల్య వివాహాల నిరోధక చట్టం పోస్టర్ ను విడుదల చేసారు.ఈ సమావేశం లో డిబ్ల్యుఓ. రమేష్, డిఎంహెచ్ఓ. దన్ రాజ్, సిబ్ల్యుఓ.ఐసిడిఎస్. సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో పైరవి సంఘాలను బొంద పెట్టండి

**-టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఉద్యోగుల కార్మికుల ఉద్యమానికి 126 సంవత్సరాల చరిత్ర ఉంది ఎన్నో పోరాటాలు ఉద్యమాలు త్యాగాల ఫలితమే నేడు సింగరేణి కార్మికులు అనుభవిస్తున్న హక్కులు సౌకర్యాలు ఉపాధి కల్పనకు కలప తరువు తెలంగాణ కొంగు బంగారం సింగరేణి ఇప్పుడు సింగరేణిలో సంస్కరణ పుణ్యమా అని ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టబడ్డాయి ఉపాధినిచ్చే భూగర్భ గనుల స్థానంలో ఓపెన్ కాస్టు వచ్చాయి ఉరికి ఉద్యోగాలు సాధించిన గని కార్మిక వర్గం చెమ్మసును చేత పట్టి బరిగిని నిలిచిన గని కార్మిక వర్గం నేడు సింగరేణిలో లేరు హక్కుల కోసం అడిగితే గొంతులు అనిచి వేయబడుతున్నాయి సస్పెండ్లు చార్ సీట్లు నిత్య కృత్యమయ్యాయి హక్కుల కోసం కార్మిక వర్గం పక్షాన ముందు ఉండవలసిన జాతీయ సంఘాలు యజమాన్యం కనుసన్నల్లో చేరాయి పోరాడే సంఘాలకు ఇప్పుడున్న కమర్షియల్ కార్మిక వర్గం ఆచరించడం లేదు కార్మిక వర్గం ఉద్యమం అంటే కేవలం ఆర్థికపరమైన డిమాండ్ తప్ప దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు అమలు జరుపుతున్న పారిశ్రామిక విధానపరమైన కార్మిక వ్యతిరేక విధానాలు పట్ల ముఖ్యంగా జాతీయ కార్మిక సంఘాలకు చిత్తశుద్ధి కరువైంది దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం దేశ పారిశ్రామిక రంగాన్ని గంపగుత్తగా అమ్మి వేస్తుండగా నామమాత్రపు బంధు పిలుపునిచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి జాతీయ సంఘాలుగా విఫలమయ్యాయి అన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో వీరే గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణిలో సైతం మీరు విధానపరమైన ఉద్యమాలు నిర్మించడంలో విఫలమయ్యారు ప్రైవేటీకరణ నుండి ఒక్క జాతీయ పరిశ్రమను కాపాడలేకపోయారు సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేక పోయారు పాలకవర్గ పార్టీలు ఆగిపోతే నెట్టడం సాగిపోతే తిట్టడం వీరికి అలవాటుగా మారిపోయింది వీరి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న సింగరేణి లో అడుగడుగునా ప్రైవేటీకరణ జరుగుతున్న అడ్డుకోలేకపోయి ఈ వైఫల్యాల ఫలితం నేడు కార్మిక వర్గం అనుభవించబోతున్నది ప్రైవేటీకరణను




కాంట్రాక్టీకరణను సింగరేణిలో ఎత్తివేయాలని సింగరేణి కార్మికులపై ఆదాయం పన్ను మినయించాలి అలవెన్స్లపై సిఐఎల్ మాదిరిగా తిరిగి చెల్లించాలని కార్మికునికి సొంత ఇంటి పథకం కింద 250 గజాల ఇంటి స్థలం 50 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి కార్మికులు దిగిపోయిన రోజునే తరిమినల్ బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలి సింగరేణిలో కొత్త భూగర్భ గనులు తెరిపించి యువతకు ఉపాధి హామీ కలిగించి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయుటకై కార్మికుల పక్షాన నిలబడి పోరాడే అటువంటి కార్మిక సంఘం టి ఎన్ టి యు సి మోటారు సైకిలు గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్ బొల్లు మల్లయ్య దూకుట రాజయ్య ఎండి సుభాన్ పంబాల రమేష్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి హసన్ శంకరయ్య మధుసూదన్ రెడ్డి తయార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముధోల్,డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన పవర్ రామారావు పటేల్ గురువారం రోజున స్పీకర్ గడ్డం ప్రసాద్ ద్వారా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యునిగా ఎన్నికైన తాను సభ మర్యాదను పాటిస్తూ,సభ నియమాలకు కట్టుబడి ఉంటానని ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



### ఆయిల్ ఫామ్ సాగుకు

## దరఖాస్తుల ఆహ్వానం

**లోకేశ్వరం, డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయిల్ ఫామ్ తోటలపై ఆసక్తి ఉన్న రైతులు తగిన దృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని మండల క్లస్టర్ అధికారి శేఖర్ తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ మరియు ఎస్టీలకు 100% రాయితీ,బీసీలకు 90% రాయితీపై అందజేస్తున్నామని పేర్కొన్నారు.ఆసక్తిగల రైతులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

### వికాసిత్ భారత్ యాత్ర

## సన్నాహక సమావేశం

**ముధోల్,డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

ముధోల్ మండల బిజెపి నాయకులు , కార్యకర్తలు లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గురువారం వికాసిత్ భారత్ యాత్ర సన్నాక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను మండలంలోని ప్రతి గ్రామానికి చేరవేయాలని ఉద్దేశంతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈనెల 16 నుండి 26 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ తెలిపారు.

## బాసర మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నధాన సత్రం స్థలం కొనుగోలుకు దాతల విరాళాలు

**బాసర ,డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్.**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరం సమీపంలో మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నదాన సత్రం కొరకు స్థలం కొనుగోలుకు విరాళాల సేకరణ ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ గారి మరియు ముధోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కుల పెద్దల ఆధ్వర్యంలో జరుగుచున్నది.ఈరోజు నిజామాబాదు జిల్లా కేంద్రంలో విరాళాలు అందించినవారు.వడ్డెపు వికాస్ ,వడ్డెపు విశాల్ తండ్రి జ్ఞపకార్థం 1,11,116/-ఒక లక్ష పదకొండు వేయిల నూట పదహారు రూపాయలు అమ్మలు సావిత్రమ్మ, లలితమ్మ కలిసి ఇచ్చినారు.ఇట్టి కార్యక్రమంలో నిజామాబాదు ఖానాపూర్ కార్పొరేటర్ కోర్వ గంగాధర్ , భైంసా మాజీ %ూవీజ% ఛైర్మెన్ పిప్పెర కృష్ణ ,తాలూకా మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు చిమ్మన్ పోశెట్టి, అంబటి శ్రీనివాస్ గారు ,జిల్లా మీడియా సోదరులు కోర్వ సదానంద్, దొంతుల భూమయ్య మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.

## ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా -ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముధోల్, డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మండలంలోని ముద్గల్ సర్పంచ్ రామచందర్, మాజీ సర్పంచ్లు మాధవరావు, శ్యామ్ రావుతో పాటు నాయకులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలిపారు. ప్రజల సైతం తమ సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## రేపు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

**నిర్మల్ ,డిసెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ లోని సుప్రసిద్ధ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కౌన్సిలర్ నవీన్ తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం అన్నదానం ఉంటుందని పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుని కూతురి నిశ్చితార్థానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి బెల్లంపల్లి డిసెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్ బెల్లంపల్లి పట్టణ




టేకులబస్తి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. లక్కపట్ల రాజలింగు కూతురు మంజుల నిశ్చితార్థనికి హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి మరియు ఓబీసీ జిల్లా కో చైర్మన్ బండి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సోగాల రవి , వెంకటేష్, ఖలీల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫర్ల భత్యాలను చెల్లించాలని కలెక్టర్‌కు వినతి

**నిర్మల్,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో పనిచేసిన వీడియో గ్రాఫర్ల భత్యాలను చెల్లించాలని గురువారం పాలనాధికారికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్డీవో ఆదేశాల మేరకు వీడియో గ్రాఫర్లుగా పనిచేసిన వారికి వెంటనే భత్యాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీడియో గ్రాఫర్లు బాలరాజు, రాహుల్,రాజు, గోపివర్మ, అరుణ్, మధుకర్, విజయ్, వినోద్ ఉన్నారు.



## పోస్ట్ ఆఫీస్ ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన

**నిర్మల్ ,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ప్రధాన కార్యాలయం ఎదుట ఆల్ ఇండియా డక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా డక్ సేవక్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ చాలాకాలంగా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించట్లేదన్నారు. ఉద్యోగులకు 8 గంటల పని కల్పించాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని




అన్నారు. ఉద్యోగుల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కోరారు.

## ప్రమాణస్వీకారం చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం హైదరాబాదులోని అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడటంతో ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ ఉండడంతో బిజెపి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చెయ్యమని బహిష్కరించారు. దీంతో అసెంబ్లీ స్పీకర్‌గా ఈ రోజు గడ్డం ప్రసాద్‌ను నియమించడంతో ఈ రోజు ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

## ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులు పంపిణీ

**గుడిహత్నూర్,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 30మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున ఒక్కొక్కరికి చెక్కులను అందించడం జరిగిందని ట్రస్టు సభ్యుడు సంగలే చంద్రకాంత్ తెలిపారు మన్నూర్ పాఠశాలలో జడ్పిటిసీ పతంగే బ్రహ్మానంద్, గుడిహత్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ జాదవ్ సునీత, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ శివాజీ చెక్కులు పంపిణీ చేశారు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ట్రస్టు సభ్యుడు తెలిపారు




## కౌటాలలో టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు ..ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**కౌటాల,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇతరుల దగ్గర తక్కువ రేటుకు కొని మహారాష్ట్రకు తరలించి దళారులు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. జిల్లా పోలీసులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా టాస్క్ ఫోర్సు అధికారులు జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తున్నారు. ఇటీవల విస్తృత దాడులు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు గురువారం తెల్లవారు జామున కౌటాల మండలం గురుడ్ పేట్ గ్రామంలో టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో తణిఖీలు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన ఎల్కుచ్చుల పోషన్న ఇంటిలో అక్రమంగా నిలువ ఉంచి అమ్మకానికి సిద్దంగా ఉన్న పీడీఎస్ బియ్యంను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనపరచుకున్నారు.ఏడు క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యంను కౌటాల పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేశామని టాస్క్ ఫోర్స్ సీఐ, రాణా ప్రతాప్ తెలిపారు. ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ సందీప్ కుమార్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పీసీలు మధు,రమేష్, సంజీవ్ పాల్గొన్నారు.

## ధ్యానకేంద్ర వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి-జడ్పీటీసీ అజయ్ కుమార్



**వాంకిడి ,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

ఈ నెల 18.19 వ తేదీల్లో జైత్ పూర్ గ్రామంలో నిర్వహించనున్న పూలాజీ బాబా 9వ ధ్యానకేంద్ర వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలో ధ్యాన కేంద్ర కమిటీ సభ్యులతో కలిసి జడ్పీటీసీ పూలాజీ బాబా ధ్యాన కేంద్ర వార్షికోత్సవాం కరపత్రాలను విడుదల చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మహిళలకు షీ టీం అండగా ఉంటుంది

**నిర్మల్ ,డిసెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణం లోని డ్యాంగాపూర్లో గల మహిళా ప్రాంగణంలో గురువారం షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు, బాలికలకు, విద్యార్థులకు ఎటువంటి ఆపద సమయంలోనైనా షీ టీం అండగా ఉంటుందని తెలిపారు. బాలికల చట్టం, బాల్య వివాహాలు, ర్యాగింగ్, షీ టీం చేసే పనుల గురించి వివరించారు. ఒంటరిగాఉన్నప్పుడు ఏదైనా అపాయం జరిగితే 100 డయల్ చేయాలని తెలిపారు.

